


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 04-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 177 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీ రైతులకు శుభవార్త

### అన్నదాతా సుఖీభవ నిధులు విడుదల

*అమరావతి: ఏపీ రైతులకు శుభవార్త. రైతుల ఖాతాల్లోకి అన్నదాతా సుఖీభవ పథకం మొత్తాన్ని సర్కారు జమ చేసింది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా ప్రతి రైతు ఖాతాలో వెయ్యి రూపాయలు జమ చేసిన ప్రభుత్వం బుధవారం మొదటి విడత మొత్తం మిగిలిన రూ.3వేలు వారి ఖాతాల్లోకి బదిలీ చేసింది. దాదాపు 45 లక్షల మంది రైతు ఖాతాల్లోకి రూ.1349.81 కోట్లు మేర సర్కారు జమ చేసింది. పెట్టుబడి సాయం కింద ఏటా 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న రైతులకు కేంద్ర సాయంతో కలిపి రూ.15వేలు, పెద్ద రైతులకు రూ.10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.*

# దోపిడీని అరికట్టండి

- పచ్చ రౌడీయిజం రాజ్యమేలుతోంది
- యరపతినేని మైనింగ్ మాఫియా సృష్టించారు
- ఆయనతో చంద్రబాబు, లోకేష్ భాగాలు పంచుకుంటున్నారు
- ఎన్నికల ముందు మన పథకాలు కాపీ కొట్టారు
- చంద్రబాబు గత చరిత్రను గుర్తుకు తెచ్చుకోండి
- పిడుగురాళ్ల ఎన్నికల సభలో వైఎస్ జగన్



పిడుగురాళ్ల (గుంటూరు జిల్లా) : గురజాల నియోజకవర్గంలో రౌడీయిజం రాజ్యమేలుతోందని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు మైనింగ్ మాఫియా సృష్టించారని, ఈ దోపిడీని అరికట్టాల్సిన సీఎం చంద్రబాబు నాయుడు ఆయన కొడుకు నారా లోకేష్ యరపతినేనితో బాగాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గుంటూరు జిల్లా, గురజాల నియోజవకవర్గం పిడుగురాళ్లలో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల ముందు చంద్రబాబు తమ పథకాలను కాపీ కొట్టి మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారన్నారు. పసుపు కుంకుమ పథకానికి మోసపోవద్దని, అధికారంలోకి రాగానే నవరత్నాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు. గురజాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తరువాయి 2లో..

## కాంగ్రెస్‌ది కపటపూరిత మేనిఫెస్టో

- ఓటు బ్యాంకు కోసమే తాపత్రయం
- నమ్మకానికి, అవినీతికి.. నిబద్ధతకు, కుట్రకు
- మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికపై మోదీ విమర్శలు



ఇటానగర్: కాంగ్రెస్ పార్టీది అబద్ధాల, కపటపూరిత మేనిఫెస్టో అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ నేడు అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తూర్పు సియాంగ్ జిల్లా పాసిఘాట్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని.. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై విమర్శల వర్షం కురిపించారు.

కాంగ్రెస్ ప్రతిసారి అబద్ధపు హామీలే ఇస్తుంది. 2009 నాటికి ప్రతి ఇంటికి విద్యుత్ సదుపాయం కల్పిస్తామని 2004లో హామీ ఇచ్చింది. కానీ 2014 వరకు 18000 గ్రామాల్లో విద్యుత్ సదుపాయం లేదు. ఇప్పుడు కూడా మళ్లీ అలాంటి హామీలే ఇస్తోంది. ప్రజలను తెలివి తరువాయి 2లో..



## ఇప్పటి ప్రత్యామ్నాయం జనసేన

- పవన్ కళ్యాణ్ ఏపీ సీఎం కానున్నారు
- ప్రజలు మార్పు కోరుకొంటున్నారు
- చంద్రబాబు, జగన్ వలలో పడవద్దు
- ప్రెస్ మీట్‌లో బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి
- మాయావతి పీఎం కావాలన్నది మా ఆకాంక్ష
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన, బిఎస్పీ, సిపిఐ, సిపిఎంలతో కూడిన కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కానున్నారని బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి స్పష్టం చేశారు. లోక్ సభ, శాసనసభ రెండింట్లోనూ ఈ కూటమి విజయం సాధిస్తుందని వెల్లడించారు. బుధవారం విశాఖలోని తరువాయి 2లో..

### అన్ని వర్గాల వారికి అండగా ఉంటాం

వైసీపీ ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు

వార్త 8వ పేజీలో..

ఒక్క హైదరాబాద్ పోయినా ఫర్వాలేదు.. మీరు గెలిపిస్తే

## 20 నగరాలు తయారు చేస్తా

- రాష్ట్రంలో అభివృద్ధి పనులు భారీగా చేశా
- నెల్లూరు జిల్లాలో అన్ని స్థానాలు గెలిపించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు



ఆత్మకూరు (నెల్లూరు): 2014లో రాష్ట్రం విడిపోయినప్పుడు ఏపీలో ఉద్యోగులకు కనీసం జీతాలు వస్తాయా? వృద్ధులకు పింఛన్లు వస్తాయా? అనే అనుమానం ప్రజల్లో కలిగిందని, కానీ ఐదేళ్లలో రాష్ట్ర రూపురేఖలు మార్చగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి పనులు భారీగా చేశామని తెలిపారు. మొదటి పదేళ్లు హైదరాబాద్‌లో ఉండొచ్చనే వెసులుబాటు ఉన్నా కేసీఆర్ చులకన ప్రవర్తన వల్ల ఏపీకి వచ్చేశామని గుర్తు చేశారు. ఒక్క హైదరాబాద్ పోయినా పర్లేదని మరో 20 హైదరాబాద్‌లు తయారు చేసే సత్తా తనలో ఉందని ఉద్ఘాటించారు. కానీ గత ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో మూడు సీట్లు మాత్రమే గెలిపించినందుకు ముఖ్యమంత్రి నిరాశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించినట్లే నెల్లూరులోనూ గెలిపించాలని అభ్యర్థించారు. పట్టిసీమ ద్వారా నెల్లూరు జిల్లాకు కూడా సాగునీళ్లిచ్చానని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లా తరువాయి 2లో..

నా బిడ్డ

## ఎవరికీ భయపడడు

### చంద్రబాబు ఎంతకైనా తెగిస్తాడు

### వైకాపా గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ



హైదరాబాద్ : కుట్రలు, కుతంత్రాలతో జగన్ బాబుపై అక్రమ కేసులు బనాయించి... నానా ఇబ్బందులు పెట్టి, జైలుకు పంపించినప్పుడే నా బిడ్డ భయపడలేదు. నా కొడుకు ఎవరికీ భయపడడు, ఎవరి కాళ్లు మొక్కడు. ఎవరితో పొత్తు పెట్టుకోడు. ప్రజలతోనే అనుబంధం...మీతోనే నా బిడ్డ పొత్తు




### తెదేపా అభ్యర్థి ఇంట్లో ఐటీ సోదాలు

ప్రొద్దుటూరు: తెదేపా అభ్యర్థులే లక్ష్యంగా రాష్ట్రంలో ఆదాయ పన్ను శాఖ అధికారుల దాడుల పరంపర కొనసాగుతోంది. తాజాగా కడప జిల్లా మైదుకూరు తెదేపా అభ్యర్థి, తితిదే ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటిపై ఐటీ అధికారులు దాడులు చేశారు. వైఎంఆర్ కాలనీలో ఉన్న ఆయన నివాసంలో రెండు బృందాలు సుమారు గంట నుంచి సోదాలు కొనసాగిస్తున్నాయి. ఐటీ అధికారులు వచ్చిన సమయంలో పుట్టా సుధాకర్‌యాదవ్ నివాసంలో లేరు. ఆయన మైదుకూరు ఎన్నికల ప్రచారానికి వెళ్లినట్టు సమాచారం. ఇంట్లో కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే ఉండటంతో వారి సమక్షంలో తనిఖీలు కొనసాగిస్తున్నారు.



# ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేదల పక్షపాతి



## వాసుపల్లి గోవింద్ సాకేత్

విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే తనయుడు వాసుపల్లి గోవింద్ సాకేత్ కొనియాడారు. విశాఖ దక్షిణం, 44 వ వార్డు అధ్యక్షుడు ఈరోతి చిన కుమార్, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జ్ఞానాపురం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి దక్షిణ నియోజకవర్గాన్ని .. ఎమ్మెల్యే ఎంతగా అభివృద్ధి చేశారో..వివరించారు. ప్రజాసమస్యలు పరిష్కరించడం కోసం ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని అన్నారు. దక్షిణం లోని నిరుపేదలకు సొంత గూడు కల్పించడం కోసం ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఎక్కువమంది పేదలు ఉండే ప్రాంతమని, ఇక్కడ ప్రజల దయనీయ పరిస్థితులను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి 15 వేల ఇళ్లను మంజూరు చేయించారని కొనియాడారు. టిడిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని కొనియాడారు. మరోమారు టిడిపి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్ల్యూ భాస్కర్, నర్గీస్, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

# వైసీపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు



అనకాపల్లి : 200 మంది కార్యకర్తలతో సీతానగరం టీడీపీ మాజీ సర్పంచ్ గంగుపాం రామలక్ష్మి, ఆమె భర్త గంగుపాం మహేష్ , వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలోకి చేరారు.

బుధవారం వీరు దాడి రత్నాకర్, గుడివాడ అమర్‌నాథ్, సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి రత్నాకర్, అమర్‌నాథ్ కండువాలు వేసి ఆహ్వానించారు.



*విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం లో ఎం వి వి ప్రచారపర్వం అట్టహాసం గా జరిగింది. ఇందులో భాగం గా 19వార్డు రామ్ నగర్ ప్రాంతంలో తూర్పు అభ్యర్ది అక్కరమాని విజయనిర్మల తో ప్రచారాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా నవరత్నాల అంశాలను ప్రజలకు తెలియజేసారు. ఈ ర్యాలి లో లో అశేష జనవాహిని పాల్గొని ఎం వి వి కు బ్రహ్మరథం పట్టారు.*

# 11వ వార్డు వైకాపా నాయకులు టీడీపీలో చేరిక




సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలోని 11వ వార్డు వైఎస్ఆర్ సీపీకి చెందిన రమణారెడ్డి తన అనుచర వర్గం సుమారు 2000 మందితో బుధవారం టీడీపీలో చేరారు. వీరందరినీ మంత్రి గంటా శ్రీనివాసరావు టీడీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వార్డులోని యువకులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మొహమాటం లేకుండా తనను స్వయంగా సంప్రదించవచ్చునని యువతకు గంటా హామీ ఇచ్చారు. యువ నాయకుడు రమణా రెడ్డి మాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశానని, ఎంత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేసినా వైకాపాలో గ్రూపు రాజకీయాలతో గుర్తింపు కలగడం లేదని ఆవేదన చెంది మంత్రి గంటా శ్రీనివాసరావు సారథ్యంలో తామంతా పని చేసేందుకు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నామని రమణారెడ్డి తెలియజేశారు. రాబోవు ఎన్నికలకు వార్డులోని అన్ని బూత్‌లలో తామంతా కష్టపడి పని చేసి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని చేపడతామని, ఉత్తర నియోజకవర్గంలోనే 11వ వార్డులో అత్యధిక మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తానని రమణారెడ్డి తెలియజేశారు.

# ప్రమాద ప్రాంతాన్ని సందర్శించిన వైసీపీ నాయకులు

అనకాపల్లి ... పట్టణంలో నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని వైసీపీ నాయకులు బుధవారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి ఆకస్మికంగా అగ్నికీలలు ఎగసిపడి ఆలయానికి వచ్చేవారికి అద్దెలకు ఇచ్చే, పందిర్లు కాలిపోయాయి. దీంతో వారంతా రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న గుడివాడ అమర్‌నాథ్, దాడి రత్నాకర్, ఆళ్ల నాగేశ్వరరావు, తదితరులు సందర్శించారు. వారి సానుభూతిని తెలియజేసారు. న్యాయం చేయాలని, అధికారులు డిమాండ్ చేసారు. సొంత నిధులు మూడు వేలు చొప్పున 20 మంది బాధితులకు పరిహారం అందజేసారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పంచకర్ల



అచ్యుతాపురం :యలమంచిలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ప్రచారంలో దూసుకుపోతున్నారు .బుదవారం పంచకర్ల పార్టీ నాయుకులు ప్రగడ నాగేశ్వరరావు,లాలం భాస్కరరావు లతో కలిసి చోడపల్లి , అచ్యుతాపురం, వెదురువాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు .ప్రచారంలో పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు .ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందాలంటే టీడీపీని గెలిపించాలన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు

మండల టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు ,కూనిశెట్టి రమణ, కర్రి రమణ పుర్రె శ్రీను టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఆటోవాలా.. ఎంవీవీ..



*ఆటో నడుపుతున్న ఎంవీవీ విశాఖపట్నం, ఏప్రియల్ 3 వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖలోక్సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఆటో వాలా అవతారం ఎత్తారు. సీతమ్మ ధార ఈనాడు దరి ఆటో యూనిఫా ధరించి రయ్..రయ్ మంటూ ఆటోరిక్షా నడిపారు. ఈ సందర్భంగా జగన్ ఆటోవాలాలలకు ప్రకటించిన వార్షిక సహాయం రూ.10 వేల పై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు.*



*19 వ వార్డు రామనగర్ పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ అభ్యర్థి అక్కరమానివిజయనిర్మల గారుమరియు పార్లమెంట్ అభ్యారి ఎం.వి.వి. సత్యనారాయణ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎక్కడ చూసినా వృద్ధాప్య పెన్షన్లు వికలాంగులకు పెన్షన్లు అందక లేదని చెప్పడం చాలా కారణమని పెన్షన్లు ఇవ్వడం లో కూడా జన్మభూమి కమిటీల పేరుతో లంచాలు అడగడం చాలా దారుణంగా ఆమె అన్నారు... ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ నారాయణ మూర్తి గారు వార్డ్ అధ్యక్షుడు తిరు నాథ్ ఇంచార్జ్ పల్లా దుర్గారావు మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు*

# పురందేశ్వరి ఎన్నికల రోడ్ షో

విజయనగరం : భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంటు నియోజక అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి, విశాఖ భీమిలి అసెంబ్లీ నియోజక అభ్యర్థి కోరాడ అప్పారావు ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. సింహాచలం గోశాల నుంచి అడవివరం, సింహాచలం, సింహాచల దేవాలయం, శొర్యాం, నీళ్ళకుండీలు జంక్షన్, పద్మనాభం, రెడ్డిపల్లి చిన్నాపురం తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి

## దోపిడీని అరికట్టండి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసు మహేష్‌రెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలను ఆదరించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సభలో ఆయన ఏమన్నారంటే..

తాగు నీటి సమస్యను పట్టించుకోలేదు..

పక్కనే నాగర్జునసాగర్ ఉంటుంది.. కానీ తాగడానికి మంచి నీళ్లు ఉండవ్. ఐదేళ్ల పాలనలో ఎన్నడూ ఈ సమస్యను పట్టించుకోలేదు. ఎన్నికలు ముందు చంద్రబాబు సుపుత్రుడు నారా లోకేష్ వచ్చి బుగ్గవాగు నుంచి కృష్ణ నీళ్లు తెస్తామని టెంకాయ కొడుతాడు. ఐదేళ్లు గుర్తుకురాని నీటి సమస్య ఎన్నికల ముందే గుర్తుకు వస్తుంది. రైతన్నలకు సాగు నీరు లేదు. పత్తికి గిట్టుబాటు ధరలేదు. మిర్చి పంటకు క్వింటాల్ రూ.6వేలు కూడా రావడం లేదు. 70 గ్రామాలు పూర్తిగా తాగు నీరులేక ఇబ్బందులు పడుతున్నాయి. లక్ష మంది పైచిలుకు నివాసం ఉంటున్న పిడుగురాళ్లలో కనీసం 100 పడకల ఆసుపత్రి లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే గుంటూరుకు వెళ్లే పరిస్థితి. గురజాలలో యరపతినేని అనే దిక్కుమాలిన ఎమ్మెల్యే ఉన్నారు. మైనింగ్ వ్యాపారంతో గనులను దోపిడీ చేస్తున్నారు. థియేటర్ల యజమానులు డబ్బులు ఇవ్వకుంటే సినిమా థియేటర్లు మూసే పరిస్థితి ఉంది. పేకట క్లబ్బులు, మైనింగ్ మాఫియాతో ఇక్కడ రౌడీయిజం రాజ్యమేలుతోంది. ఆయన పాలన మోసం, అబద్దాలు, అవినీతి, అన్యాయం అనే పదాలతో నిండిపోయింది.

## కాంగ్రెస్‌ది కపటపూరిత మేనిఫెస్టో

తక్కువ వారిని చేసేందుకు అబద్ధాలతో మేనిఫెస్టో తయారుచేసింది. అది మేనిఫెస్టో కాదు. అబద్ధాల పుట్ట. కేవలం ఓటు బ్యాంకు కోసమే ఆ పార్టీ పనిచేస్తుంది. కానీ మేం ఇచ్చిన హామీలను నెరవేర్చాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం భాజపా కట్టుబడి ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్‌ను తూర్పు ఆసియాకు గేట్‌వేగా మారుస్తాం. మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తాం. ఇందుకోసం ఎదురయ్యే సవాళ్లను సవాల్ చేస్తూ ముందుకెళ్తాను అని మోదీ చెప్పుకొచ్చారు. రైతులను మోసం చేసి ఓట్లు అడిగే పార్టీ తమది కాదని మోదీ ఈ సందర్భంగా అన్నారు. వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నామన్నారు. ఈ ఎన్నికలు నమ్మకానికి, అవినీతికి.. నిబద్ధతకు, కుట్రకు మధ్య జరుగుతున్న పోరు అని మోదీ తెలిపారు.

## ఇప్పటి ప్రత్యామ్నాయం జనసేన

సాయిప్రియ రిసార్ట్స్‌లో బిఎస్పీ అధినేత్రి మాయావతి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాయవతి మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా కాలం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగలేదు. అభివృద్ధి జరగకపోవడం వల్లే తెలంగాణ ఉద్యమం వచ్చింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీకి తగిన న్యాయం జరగలేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవం. ఏపీకిచ్చిన హామీలను ప్రధాని మోదీ నెరవేర్చలేదు. ప్రత్యేక హోదా కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్, బీజేపీలపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఏపీ ప్రజలు చంద్రబాబు, జగన్ వలలో పడవద్దు. ఏపీ ప్రజలు కొత్త నాయకత్వాన్ని ఆదరించాలి. ఇప్పుడున్న రాజకీయ పక్షాలలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయం. పవన్ కల్యాణ్‌తో పాటు బీఎస్పీ, వామపక్షాలు కలిసి పనిచేస్తున్నాయి. మా కూటమికి సంపూర్ణ మద్దతు లభిస్తుందని భావిస్తున్నాం అన్నారు.

మాయావతి మార్గనిర్దేశకత్వం కోరుకొంటున్నాం

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ , కాంగ్రెస్ పార్టీల తర్వాత ఏకైక జాతీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీయే. బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి మార్గనిర్దేశం కోరుకుంటున్నాం. మాట ఇస్తే నిలబడే తత్వం, పాలన అనుభవమే ఆమె వెంట నడిచేలా చేసింది. 2014లో అప్పటి పరిస్థితులను అనుసరించి బీజేపీ, టీడీపీలతో కలిసి పని చేశాం. సన్నిహితులు, మేధావులు 2019 సార్వత్రిక ఎన్నికలకు బీఎస్పీతో కలవాలని కోరారు. వాళ్ల సూచన మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పోటీ చేస్తున్నాం. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామంటూ కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించారు. దళితుడిని సీఎం చేయకపోయినా ప్రధానిని చేసే అవకాశం ఉంది. ఈ దేశానికి బెహన్ జీ మాయావతిని ప్రధానిగా చూడాలన్నది నా ఆకాంక్ష. దేశానికి ఓ పోరాట యోధురాలు ప్రధాని కాబోతున్నారు. ప్రత్యేక హోదా విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను తీవ్రంగా వంచించాయి. అధికారం అనుభవించిన రెండు జాతీయ పార్టీలు కూడా వారికి నచ్చిన వ్యక్తులు, నచ్చిన ప్రాంతాలకు మాత్రమే న్యాయం చేశాయి. మాయావతిని నమ్మడానికి ప్రధానమైన కారణం 2007లో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ రూ. 45వేల కోట్లు ఉంటే దానిని రూ. 3 లక్షల కోట్లకు తీసుకెళ్లారు. మాయవతి మనదైన చరిత్రను యూపీలో చూపించారు. లా అండ్ ఆర్డర్ బలంగా అమలు చేయడంతోపాటు చట్టాలకు ఎవరూ అతీతులు కాదని తప్పు చేసిన తమ పార్టీ ఎమ్మెల్యేలను సైతం శిక్షించారు. ఆమె పాలన అనుభవం, నోయిడాను అభివృద్ధి చేసిన విధానం అమోఘం. ప్రధానమంత్రి కాగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రాంతీయ పార్టీలను అర్థంచేసుకోలేని స్థితిలో కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశానికి బీఎస్పీ అవసరం చాలా ఉంద బీన్నారు. ఈ సమావేశంలో బిఎస్పీ ప్రధాన కార్యదర్శి మిశ్రా, ఉమ్మడి రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

## 20 నగరాలు తయారు చేస్తా

ఆత్మకూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైకాపా నాయకుల నెత్తిపై రూ.వెయ్యి పెడితే రూ.పదికి కూడా కొనే పరిస్థితి ఉండదు. వీరు దేశానికి, రాష్ట్రానికి భారం. ఇక్కడ బీద మస్తాన్‌రావు ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ప్రత్యర్థిగా ఉన్న వైకాపా నాయకుడు ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఏమైనా పోలిక ఉందా. ఆయన తెదేపాలో ఉన్నప్పుడు అన్ని పనులు చేసుకొని చివరికి వైకాపాలోకి వెళ్లిపోయారు. ఈయన్ని ఓడించాల్సిన అవసరం ఉంది.

మోదీ.. కోడికత్తి జోడీ..

వీళ్లకు తెలంగాణలో మరో నాయకుడు కేసీఆర్ తోడు దొరికారు. కేంద్రంలో మోదీ గెలిస్తే ప్రజల జీవితాల్లో చాలా సమస్యలొస్తాయి. ఆయన ఆధునిక నియంత. అబద్ధాల కోరు అంటేనే నరేంద్రమోదీ. గాంధీ పుట్టిన గడ్డపై పుట్టారు. అహింసా మార్గంలో గాంధీ ఉంటే.. ఈయనది మాత్రం హింసా మార్గం.

ఇంటర్ పాసైనా నిరుద్యోగ భృతి..

ముఖ్యమంత్రి యువనేస్తం ద్వారా నిరుద్యోగభృతి ఇస్తున్నాం. ఇప్పటివరకూ రూ.2 వేలు ఇస్తుండగా.. త్వరలోనే రూ.3 వేలు ఇస్తాం. డిగ్రీ చదివిన వారికే కాకుండా త్వరలో ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి కూడా అందిస్తాం. మహిళలందరికీ స్మార్ట్ ఫోన్‌లు ఇచ్చి యాప్‌ల ద్వారా పనులన్నీ స్మార్ట్‌గా చేయాలని నేను చూస్తోంటే.. జీతమిచ్చి ఊరికి పది మంది వాలంటీర్లని పెడతామని జగన్ అంటారు. నేను పులివెందుల వెళ్లినప్పుడు అక్కడి జనాలు నీరాజనం పలికారు. వాళ్లంతా చాలా మంచి వాళ్లు. అభివృద్ధి, ఆదాయంలో రాష్ట్రంలో నెం.1 నియోజకవర్గం పులివెందులే అవుతుంది. నాకే సిగ్గేస్తోంది. అని చంద్రబాబు ధ్వజమెత్తారు. జిల్లాలో తమకు సమస్యలున్నాయని కొంత మంది తన దృష్టికి తెచ్చారని కానీ తనకూ, రాష్ట్రానికి జగన్ సమస్య ఉందని ఎద్దేవా చేశారు. ఒక్కసారి గెలిపించాలని జగన్ ప్రాధేయపడుతున్నారని, గెలిపిస్తే మన భవిష్యత్తు ఏమవుతుందని చంద్రబాబు ప్రశ్నించారు.

## నా బిడ్డ ఎవరికీ భయపడడు

పెట్టుకుంటాడు. అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతి నగరం రోడ్ షోలో చంద్రబాబు నాయుడును ఆమె తూర్పారబట్టారు. తాను అనుకున్నది సాధించడానికి చంద్రబాబు ఏమైనా చేస్తాడు. ఎంతకైనా తెగిస్తాడు. బెదిరిస్తాడు. మాట వినకుంటే ఏదైనా చేస్తాడు. అలాంటిది మీ భవిష్యత్ నా బాధ్యత అని చెబుతున్న చంద్రబాబు మిమ్మల్ని ఏవిధంగా కాపాడతాడు. 17 కేసుల్లో స్టే తెచ్చుకుని మేనేజ్ చేస్తున్న ఆయన...జగన్ బాబుపై 31 కేసులు ఉన్నాయంటూ ఆరోపణలు చేస్తున్నారు. నేను అడుగుతున్నా ఆ కేసులు పెట్టింది ఎవరు? మీరు కాదా?. జగన్ బాబు తనపై పెట్టిన అక్రమ కేసులపై పోరాడుతున్నాడు. మీరే చెప్పండి ఎవరికి నిజాయితీ ఉంది. తమ్ముళ్లు నన్ను రక్షించండి.. నా చుట్టు ఉండండి... మీ భవిష్యత్ నా బాధ్యత అని చెప్పుకుంటున్న చంద్రబాబుకు భయం పట్టుకుంది. అందుకే తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పకుండా...ప్రతిపక్షంతో పాటు ఎదుటి వ్యక్తులపై బురద చల్లుతున్నాడు.

కేసీఆర్‌కు మనకు ఏంటి సంబంధం..

మన రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఏం సంబంధం. ఆయన ఏమైనా ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారా? లేక వైఎస్సార్ సీపీ ఏమైనా పొత్తు పెట్టుకుందా?. మరి ఎందుకు కేసీఆర్‌ను ఓడించండి అంటూ చంద్రాబాబు ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. తన స్వలాభం కోసం చంద్రబాబు ఇంతగా దిగజారిపోవాలా?. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా?. చంద్రబాబు తరహాలోనే ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే కేఏ నాయుడు ఇసుక దోచుకున్నారు. ఉద్యోగాలు కూడా అమ్ముకుంటున్నారు. నాకు అనుభవం ఉందని చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు. ఆరువందలు హామీలు ఇచ్చారు. ఒక్కటైనా మవనెరవేర్చలేదు. రాజశేఖర్ రెడ్డి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తే, చంద్రబాబు వాళ్ల కార్యకర్తల సంక్షేమం తప్ప మరేదీ చూడలేదు. అంటూ వైఎస్ విజయమ్మ తీవ్రస్థాయిలో చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

వైఎస్సార్ పాలన మళ్లీ వచ్చేందుకు ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వైఎస్ విజయమ్మకోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్కా! కాంగ్రెస్ నుండి నిన్ను గెలిపించుకుంటాం..



అరకులోయ : ఆడది వస్తేనే అమ్మలా అర్థం చేసుకుంటాది.. అమ్మలా గోరు ముద్దలు పెడతాది అమ్మల ఆదరిస్తాదని, అరకులోయ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఏకైక గిరిజన మహిళా అభ్యర్థి ఆడపులి పాచిపెంట శాంత కుమారి డుంబ్రిగుడ రంగశీల, అనంతగిరి డముకు కాశీపట్నం ప్రచారంలో బాగంగా బారిగా అభిమానులు తరలి వచి పూల దండలు వేసి బొట్టు పెట్టీ మరి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని నినాదాలు పలికారు.

ఈ ప్రచారంలో అభిమానులు అన్నారు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జాతీయ ఉపాధిహామీ పని పథకం తెచి ప్రతి పేద గిరిజన కుటుంబంలో ఒక గోరు ముద్ద పెడుతుంది,

రేషన్ బియ్యం కిలో రూపాయికి, ప్రతి పేదోడికి ఒక ఇల్లు, విచలవిడిగా ఉద్యోగాలు ఎన్నో రకాల పథాకాలు తెచి గిరిజన కుటుంబంలో సంతోషం నింపింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ అభ్యర్థి శాంతకుమారి అక్క కొనియాడాతూ అక్క నిన్ను ఓటేసి గెలిపిస్తాము అన్నారు.

ఈ సందర్భంలో కాంగ్రెస్ అభ్యర్థి శాంతకుమారి ప్రజలతో అభిమానులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి పేదోడికి పక్క ఇల్లు, రైతుకు 2 లక్షల దాక రుణమాఫీ ప్రతి ఇంట్లో చదుకున్న ప్రతి ఒక్కడికి 3000 వేల రూపాయల భ ృతి, డ్వాక్రా మహిళకూ 20 వేల రూపాయల వరకు రుణం, చదువుకున్నా యువతి యువకులకూ ఉద్యోగాలు ఎన్నో రకాల పథాకాలు తెచి ప్రజలను ఆదూకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అంటు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అందరికి న్యాయం చేస్తానని సవాల్ చేశారు.

# టీడీపీ విజయానికి కృషి చేయండి

## గంటాకు పెరుగుతున్న ఆదరణ



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు నియోజకవర్గంలోని వార్డుల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. జీవిఎంసి పరిధిలోని పలు వార్డులకు చెందిన మహిళలు, యువకులు, వివిధ సంఘాల వారు, పలు అసోసియేషన్లకు చెందినవారు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవుతున్నారు. జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెంకు చెందిన కళింగ వైశ్య సంఘం సభ్యులు 500 మంది, సూపర్ బజార్ చైర్మన్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో 32, 33 వార్డులకు చెందిన ఏసి టెక్నీషియన్‌లు 650 మంది, 33వ వార్డు టిడిపి నేత పెద్దారెడ్డి ఆధ్వర్యంలో 33వ వార్డుకు చెందిన జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యూ యంగ్ ఫ్రెండ్స్ సభ్యులు 50 మంది, 35వ వార్డ్ కైలాసపురం లక్ష్మీ నగర్‌కు చెందిన 50 మంది త్రివేణి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి మంత్రి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఉత్తర నియోజకవర్గంలో అర్హులైన ప్రజలందరికీ అన్ని పథకాలను తాను ఎమ్మెల్యే అయిన తర్వాత అందే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారిని కోరారు . ఈ కార్యక్రమంలో ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి



నాతవరం: నర్సీపట్నం వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్‌కు ఒక్క సారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరుతూ గణేష్ సతీమణి కళావతి సోదరుడు, సినీ హీరో సాయిరాంశంకర్ నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి విస్తృతంగా ప్రచారం చేశారు. గణేష్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. నవరత్నాల కరపత్రాలను అందరికి పంచిపెడుతూ ప్రచారాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, పైల పోతురాజు, షేక్ రజాక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ లో చేరిక



భీమునిపట్నం : భీమిలి వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఎం ఎల్ ఏ అభ్యర్థి శ్రీ ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) పై అభిమానంతో భీమిలి మండలం, కొత్త మూలకుద్దుకిచెందిన సురేష్ రెడ్డి ఆధ్వర్యం లో సుమారు 50 మంది జనసేన కార్యకర్తలు వైస్సార్సీపీ పార్టీ లోకి చేరారు.అవంతి శ్రీనివాస్ గా వాళ్ళకి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.జగన్ కూడా యువకుడేనని, తను అధికారం లోకి రాగానే నవరత్నాల పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో కొయ్య చిన్నరెడ్డి, కే మోహన్ ఎర్రయ్య, బి నర్సింగ రావు , వై పృథ్వి, వై నర్సింగ్, కే గణేష్, యు శివ,చిట్టిబాబు,కే శివ,వై శివ, మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు..

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

యలమంచిలి రూరల్ : టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్‌కు భరోసా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల రమేష్‌బాబు సతీమణి మహాలక్ష్మి, కౌన్సిలర్లు ఆడారి శ్రీధర్, సుందరపు బాబ్జి, నగిరెడ్డి కాసుబాబు, పడాల సూరిబాబు, చంద్రరావు పాల్గొన్నారు.

# న్యాయం చెయ్యాలి



డాబాగార్డెన్స్: వేరే వారి కారుని తమ సొంత కారు అని నమ్మించి కంభంపాటి రిత్విక్ రాజ్, కంభంపాటి సతీష్ అనే వారు తమ వద్ద నుంచి డబ్బులు తీసుకొని మోసం చేశారని ఈ విషయంపై పోలీసులను సంప్రదించినా న్యాయం జరగలేదు అంటూ వడ్లపూడి హనుమంతరావు, వాల్మీకి శ్రీనివాస్లు ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితులు హనుమంతరావు శ్రీనివాసులు మాట్లాడుతూ అవసరానికి కారుని తమ వద్ద పెట్టి నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేశారన్నారు. మూడు రోజుల తర్వాత కారు అసలైన ఓనరు వచ్చి కారును తీసుకు వెళ్లిపోయారని పోలీస్ స్టేషన్ కు వెళ్లి మోసం చేసిన రిత్విక్ రాజ్ సతీష్ ల పై ఫిర్యాదు చేశామని పోలీస్ స్టేషన్ కు పలి శెట్టి సతీష్ అనే వ్యక్తి వచ్చి నిందితులను విడిపించి బ్యాంకు చెక్కు కూడా ఇచ్చారని, కానీ ఆ బ్యాంకు చెక్కులు బ్యాంకులో వేస్తే చెక్ బౌన్స్ అయిన కారణం చేత వెళ్లి అడిగితే మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారని వారు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని హనుమంతరావు శ్రీనివాసులు కోరారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గిస్తాం

## వైసిసి అభ్యర్థి ఉమాశంకరగణేష్



నర్సీపట్నం: తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గిస్తామని నర్సీపట్నం వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఇంటి పన్నులు తగ్గించని మంత్రి, ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే పన్నులు తగ్గిస్తామని చెప్పడం హాస్యస్పందంగా ఉందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ఏమి చేశారని ప్రశ్నించారు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలు రౌడీయిజం చేస్తున్నారని అయ్యన్నపాత్రుడు ఆరోపణలు చేశారని, అవసరం అయితే మళ్లీ రౌడీయిజం చేస్తామని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ రౌడీయిజం చేయడం ఏంటి మీరు 1989 నుంచి నిరంతరంగా మంత్రి రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో ఎంతో మందిపై దాడులు చేశారని, దౌర్జన్యంగా ఇళ్లు ఆక్రమించుకున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మళ్లీ అయ్యన్నపాత్రుడును గెలిపిస్తే రౌడీయిజం పెరుగుతుందన్నారు. నర్సీపట్నంలో మైదాన ప్రాంత గిరిజనుల కోసం మినీ ఐటిడిఎ ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. గిరిజనులకు ఐటిడిఎ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, గొలుసు నర్సింహమూర్తి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలు వైసిపిలో చేరిక

రోలుగుంట : రోలుగుంట మండలం అడ్డసరం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నుంచి పది మంది కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల వైసిపి అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కరణం జయదేవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి శ్రీనివాస్, పంచాయతీ వైసిపి నాయకులు కృష్ణరామ్‌నాయుడు, తంగేటి సత్తిబాబు, తాతబాబు, నానాజీ, శ్రీను, సుదీర్‌లు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి అదృశ్యం

కొయ్యూరు : నడింపాలెం బాలుర ఆశ్రమ పాఠశాల ఆరో తరగతి విద్యార్థి మర్రి ఈశ్వర్ అదృశ్యంపై కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రెడ్డి అసిరితాత తెలిపిన వివరాల ప్రకారం ఈశ్వర్ గత నెల 16 నుంచి కన్పించడం లేదని హెచ్‌ఎం సింహాచలం, చింతపల్లి మండలం గానుగులపాడుకు చెందిన విద్యార్థి తండ్రి అర్జున్ ఫిర్యాదు చేశారు. తెలుగు రంగు ఛాయ కలిగిన మూడున్నర అడుగుల ఎత్తు, ఎరుపు రంగు షర్టు జీన్‌ప్యాంట్ వేసుకొని తప్పిపోయాడన్నారు. ఆచూకీ తెలిపిన వారు 9440904241, 9492771100, 9494671167 నెంబర్లను సంప్రదించాలని ఎస్సై కోరారు.

# 28 నుంచి వైజాగ్ స్టైల్ వీక్ - 2019 ఫైనల్ షో పోటీలు




డాబాగార్డెన్స్ : వైజాగ్ స్టైల్ వీక్ - 2019 ఫైనల్ షో పోటీలను విశాఖలో ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహిస్తున్నట్లు మూన్ పవర్ ఈవెంట్ సంస్థ ఆర్గనైజర్ మూన్ పవర్ శ్రీనివాస్ తెలియజేశారు. బుధవారం ఉదయం విశాఖలోని మహారాణి పేట దగ్గర ఉన్న రాక్డేల్ హెూటల్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫ్యాషన్ డిజైనర్స్ ఎట్ బ్యూటీ క్యు పోటీల ఈవెంట్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేమ్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మీసెస్ ప్రశాంతి, మిసెస్ లక్ష్మి, క్వీన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ స్కూల్ ఆఫ్ డిజైన్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎం. ఏ .బాసిత్, డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ నిర్వాహకులు ఆష రఫ్ ఖాన్, వైజాగ్ స్టైల్ వీక్ - 2019 లో ఫైనల్ కు చేరిన మహిళలు పాల్గొన్నారు.

# కంపేక్షన్ వాహనాలను పూర్తి సామర్థ్యంతో వినియోగించండి

- చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం
- చెత్త నిల్వ - బదిలీ కేంద్రాలు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దండి
- యం.యస్ఎఫ్ -3 ని సందర్శించి పలు సూచనలు
- అపరిశుభ్రతకు సెలవు - పరిసరాల పరిశుభ్రతకు నెలవు
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: క్లోజ్‌డ్ కంపేక్షన్ వాహనాలను పూర్తి సామర్థ్యంతో చెత్త తరలింపుకు వినియోగించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. టౌన్ కొత్త రోడ్ లోని యం.యస్.ఎఫ్-3 ను బుధవారం ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. తోలుత వెయిట్ స్లిప్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా కంపేక్టర్ బిన్లనుండి క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ ట్రాన్స్‌పోర్ట్ వాహనంలోకి డంప్ చేయడాన్ని పరిశీలించారు. చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. చెత్త నిల్వ బదిలీ - రవాణా కెంద్రాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అభిలషించారు. సాంకేతిక, సాధారణ లోపాలను గుర్తించి, సరిచేసి ఆలస్యాన్ని నివారించాలని, సమయం వృధాకాకుండా చూడాలని ఆదేశించారు. కంపేక్టర్ బిన్లు చెత్తను డౌన్‌లోడ్ చేసిన దాని నుండి క్లోజ్డ్ కంపేక్షన్ వాహనాలలో లోడ్ చేయడం, అక్కడ నుండి కాపులుప్పాడ రవాణా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. యం.యస్.ఎఫ్-3 పరిసరాలను మరింత పరిశుభ్రంగా, కుడ్య చిత్రాలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అభిలషించారు. అపరిశుభ్రతకు సెలవుగా, పరిసరాల పరిశుభ్రతకు నెలవుగా రూపొందించడం ద్వారా ఆరోగ్య విశాఖకు దోహదపడాలని అభిప్రాయపడ్డారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, ఇ.ఇ రాయలబాబు, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, యం.యస్.ఎఫ్ ఇన్‌ఛార్జి గణేష్ తదితరులు పాల్గోన్నారు.

# వైస్సార్ సీపీ గెలుపుతోనే దళితులకు న్యాయం




భీమునిపట్నం : ఆంధ్ర రాష్ట్రంలో ఉత్తరాంధ్ర జిల్లాలు బాగా వెనుకబడిన ప్రాంతాలని ముఖ్యంగా దళితులు ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ప్రాంతం కూడా ఈరోజు ఉత్తరాంధ్ర అని మాలమహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు అన్నారు. బుదవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో దళితులకు అన్యాయం జరిగిందని, ఎస్ సి ల వర్గీకరణ వలన మాలో మాకు సోదర భావం పోయిందని అందుకే దళితులకు చెందిన నిధులను కూడా దారి మల్లిస్తున్నారని, ఆయన తెలుగుదేశం పార్టీని విమర్శించారు. అంతే కాకుండా తెలంగాణ నుండి ఉత్తరాంధ్ర విడిపోయిన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆ తర్వాత నామినేటెడ్ పదవులు రెండు ఎం ఎల్ సి ఉత్తరాంధ్ర కి దక్కాయని అయినా చంద్రబాబు దళితులకు మొండి చెయ్యి చూపారని ఆయన అన్నారు. ఎస్ సి సోదరుల మధ్య కుల చిచ్చు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వై ఎస్ ఆర్ పాలనలో ఫీస్ రీఎంబర్స్మెంట్ వలన యస్ సి , బీసీ మైనార్టీ వర్గాలు ఎందరో ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు అయ్యారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలుగుదేశం హయాంలో ఫీస్ రీఎంబర్స్మెంట్ కు ఆధార్ కార్డ్ జత చేయడం వలన దళితులకు విద్యను దూరం చేశారని , అంతే కాకుండా ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసినప్పటికి అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నవారికి బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులతో తల్లడిల్లుతున్నారని ఆరోపించారు. అందుకే మాలమహానాడు తమ సంపూర్ణ మద్దతు వైస్సార్ పార్టీ కి ఇస్తుందని , భీమిలీ నియోజకవర్గ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ను, పార్లమెంటు అభ్యర్థి ఎం.వివి సత్యనారాయణ లను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి లో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజుల తాళ్ల వలస మాజీ సర్పంచ్ బోని వెంకట రమణ, మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బోని సన్నిబాబు, బోని హరిబాబు, బోని నర్సింగరావు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వైసిపి అభ్యర్థి గణేష్ ప్రచారం



నర్సీపట్నం : నర్సీపట్నం వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంరగణేష్ నర్సీపట్నం మున్సిపాలిటీలోని 1వవార్డు పీనారిపాలెంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు గణేష్‌కు ఆవార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలజల్లులు కురిపించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభలో గణేష్ మాట్లాడుతూ వైసిపికి ఒక్కసారి అవకాశమివ్వండని ఓటర్లను కోరారు. అలాగే నవరత్నాలతో పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మున్సిపాలిటీలో భారంగా మారిన ఇంటి పన్నులను తగ్గిస్తానని చేస్తామని హామీ ఇచ్చారు. ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు గొలుసు నర్సింహమూర్తి, మహిళా నాయకులు చోటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కాంగ్రెస్ మేనిఫెస్టో.. పేదల వరాల మూట

సాధారణ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో పేరిట వరాల మూట విప్పింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పుకోదగినది- న్యూన్‌తమ్ యోజన పథకం. దేశంలో ఇరువై శాతం ఉన్న అత్యంత పేదలకు నెలకు ఆరు వేల రూపాయల లెక్కన ఏడాదికి 72 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించింది. వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ కల్పన, విద్యతోపాటు వైద్యానికి పెద్దపీట వేసి ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తామని కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మహిళలను ఆకట్టుకోవడానికి అలాగే ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న-చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లును కూడా తెస్తామని హామీ ఇచ్చింది. దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పుకున్నది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు చెప్పినట్లు రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా అన్నిరంగాల్లో రెండుకోట్లకు పైగా ఉద్యోగాలను పీకేసిందని ఆరోపిస్తూ, కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్‌రంగ సెక్టార్, న్యాయవ్యవస్థల్లో ఖాళీగా ఉన్న నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఫథకాల అమలును పర్యవేక్షించేందుకు కొత్తగా గ్రామానికొకటిచొప్పున పది లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రకటించింది. అలాగే నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు రుసుమును రద్దుచేస్తామని కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దేశ అవసరాలకు అనుగుణంగా రక్షణ బడ్జెట్ కేటాయింపులను పెంచుతామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నది.

వ్యవసాయరంగ సంక్షోభాన్ని పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ సాగునీటిరంగ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో చెప్పలేదు. దేశంలోని జీవనదుల్లో విస్తారంగా ఉన్న నీటి వనరులను వ్యవసాయరంగానికి ఎలా మళ్లిస్తారో కార్యాచరణలేదు. మొత్తంగా దేశంలో వ్యవసాయానికి, ఉత్పత్తి రంగానికి పెద్దపీట వేసి, యువతకు ఉద్యోగ కల్పన చేయటం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం చూపవచ్చునంటూ దాటవేశారు. ఇంతకాలం జనాకర్షక పథకాలతో కాలం వెళ్లదీసిన కాంగ్రెస్, మళ్లీ ఇప్పుడు పాత పద్ధతిలోనే మ్యానిఫెస్టోను రూపొందించి జనం ముందుకు వస్తున్నది. వచ్చే ఐదేండ్లలో పారిశ్రామిక వృద్ధిని 16 శాతం నుంచి 25 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ ప్రకటించింది. రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం తెచ్చిన ఎలక్ట్రోరల్ బాండ్ల విధానాన్ని రద్దుచేస్తామని కూడా మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఈ విధంగా అన్నివర్గాలను ఆకర్షించడానికి హామీలను పొందుపరిచిన కాంగ్రెస్ అధినాయకత్వం తమ మ్యానిఫెస్టో ప్రజాకాంక్షలకు ప్రతిరూపంగా ఉన్నదని ప్రకటించుకున్నది. ఎన్నికల ప్రకటన వెలువడి ప్రచారం ప్రారంభమైనప్పటికీ ఇంతకాలం ఏ ప్రధాన జాతీయ పార్టీ కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలను ప్రకటించలేదు. ఎవరు ముందు తమ ప్రణాళికను ప్రకటిస్తే దానికన్నా, కొంత మెరుగైనరీతిలో తమ మ్యానిఫెస్టోను ప్రకటించాలని బీజేపీ, కాంగ్రెస్ ఎదురుచూశాయి. ఇంతకాలం ప్రత్యర్థి పార్టీల పై ఆరోపణలు, విమర్శనాస్త్రాలకు మాత్రమే పరిమితమయ్యాయి. తాజాగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రకటించగానే బీజేపీ తన సహజ ధోరణిలో ప్రతిస్పందించింది. తమకు రెండో మారు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో చెప్ప కుండా, కాంగ్రెస్‌ది మోసపూరిత ప్రణాళిక అని, విభజన రాజకీయాలు చేస్తున్నదని ఆరోపి స్తూ విరుచుకుపడటం గమనార్హం. మోదీ హయాంలో దేశవ్యాప్తంగా విద్వేష మూకదా డులు పెరిగిపోయాయి. బలహీనవర్గాలపై దేశద్రోహ నేరం మోపి వేధించడం ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో దుర్వినియోగ మవుతున్న 124ఏ చట్టాన్ని ఎత్తివేస్తామని కాంగ్రెస్ ప్రకటించి, రాజ్యాంగంలో పొందుపర్చిన ఐపీసీ చట్టాలతోనే నేర విచారణలు జరుపుతామని ప్రకటించటం ఆహ్వానించదగినది. ఆదివాసు లు, వెనుకబడినవర్గాల ప్రజల సంక్షేమం, హక్కుల రక్షణకు భరోసా ఇచ్చింది. మూకదాడులను కట్టడిచేసి, దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించటంతో పాటు, సమాజంలోని సకల వర్గాలను సం తుష్టులను చేసేందుకు ప్రయత్నం చేసింది. భద్రతా బలగాల సంక్షేమం కోసం అన్నివిధాలుగా కట్టుబడి ఉంటామని కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టో చూడటానికి ఆకర్షణీయంగానే ఉన్నా దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల జోలికిపోకుండా నేర్పుతో తప్పించుకునే ప్రయత్నం చేసింది. ఎప్పటిలాగే మ్యానిఫెస్టోలో మాటల గారడీ కనిపిస్తున్నది. విడివిడిగా సమస్యలను ఏకరువు పెట్టి వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని చెప్పటం నీడతో యుద్ధం చేయటమే. వ్యవసాయరంగ సంక్షోభాన్ని పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ సాగు నీటి రంగ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో చెప్పలేదు. దేశంలోని జీవనదుల్లో విస్తారంగా ఉన్న నీటి వనరులను వ్యవసాయరంగానికి ఎలా మళ్లిస్తారో కార్యాచరణ లేదు.



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎం ల్ ఏ అభ్యర్థి గా పోటీచేయుచున్న గోంప గోవిందురాజులను గెలిపెంచాలని కోరుతూ తాటిచెట్లపాలెం , ధర్మ నగర్ ప్రాంతాల్లో భారీ ఎత్తున ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన విశాఖ ఎం పీ అభ్యర్థి పెడడా రమణి కుమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిస్థాయిలో జరుగుతుంది అన్నారు.

## ఖబడ్దార్..చంద్రబాబు...

### సీతమ్మధార కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో రెడ్డి కులస్తుల ఆత్మీయ సమావేశం.

### ఆత్మీయ సమావేశంలో విశాఖ లోక్ సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు పూర్తి స్థాయి మద్దతు



విశాఖపట్నం: తమ పూర్తి మద్దతు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేనని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. విశాఖ పరిధి సీతమ్మధార కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మీయసమావేశంలో భాగంగా వారు పలు నిర్ణయాలను వెలువడించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ లోక్సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు తమపూర్తి మద్దతు తెలియజేసే నేపథ్యంలో పార్టీ గాజువాక ఎన్నికల పరిశీలకులు సత్తి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. అంతకుముందు ఆయనను దుశ్శాలువాతో సత్కరించిన సంఘం ప్రతినిధులు విశాఖ ఎంపీ గా ఎంవీవీ సత్యన్నారాయణకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తామని స్పష్టంచేసారు. ఈ సందర్భంగా మాట్లాడిన సత్తి రామకృష్ణారెడ్డి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఈ సమావేశం ఓ వేదికగా అభివర్ణించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కెంతేటి సత్యన్నారాయణ మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గానికి వైఎస్ఆర్ ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసారు. ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. రేపు 11న జరిగే ఎన్నికల్లో ఎంపీ, ఎంఎల్ ఎ అభ్యర్థులను గెలుపించుకోవడానికి అహర్నిశలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర అభ్యర్థి కె.కె.రాజు, పార్టీ అధికార ప్రతినిధి కొయ్యప్రసాద్ రెడ్డి తో పాటు ఉత్తర, దక్షిణ, తూర్పు, భీమిలి, పశ్చిమ నియోజకవర్గాలనుంచి పెద్ద సంఖ్యలో రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.,



వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు విజయం కోసం ఆయన సతీమణి కె.సుమ, కుటుంబ సభ్యులు వార్డుల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అందరూ మహిళలే ఈ ప్రచారంలో పాల్గొంటుండటంతో అపార్టమెంట్లలోకి కూడా వెళ్లి ప్రచారం చేయగలుగుతున్నారు. మహిళలకు బొట్టుపెట్టి మరీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. వీరి ప్రచారానికి వార్డుల్లో మంచి స్పందన వస్తోంది.

## గంటా కు రజక సంఘం ... మద్దతు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ రజక సంఘం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ ఆధ్వర్యంలో నక్కవానిపాలెం లోని వివేకానంద కళ్యాణ మండపంలో రజక సోదరుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ

సమావేశానికి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ మాట్లాడుతూ తమ కులస్తుల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయడంతో పాటు , దోబీఘాట్లు నిర్మించాలని, అర్హులైన రజకులందరికీ ఇళ్లను కేటాయించాలని, కోరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు వారి డిమాండ్లకు సాను కూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలు చారిత్రాత్మకమైనవని అన్నారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభవంగల చంద్రబాబు ఓవైపు, 31 కేసుల్లో నిందితుడిగా ఉండి 16 నెలలు జైలులో ఉన్న జగన్ ఓ వైపు ఎన్నికల్లో పోటీ పడడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. విజ్ఞులైన ప్రజలు ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అన్ని వర్గాల సంక్షేమం కోసం 115 సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నదని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని అన్నారు .ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పార్టీ నగర ఉపాధ్యక్షుడు చిన్న రహిమాన్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, టిడిపి నేత స్వాతి రెడ్డి, ఆడారి కిషోర్ కుమార్, పెద్ద సంఖ్యలో రజక కులస్తులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావుకు క్రీడా సంఘాలు, క్రీడాకారుల మద్దతు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు పలు క్రీడా సంఘాలు అసోసియేషన్ లు మద్దతు ప్రకటించాయి. ద్వారకా నగర్ లోని వి హోటల్ లో క్రీడా సంఘాలు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించాయి. సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జీవి రవిరాజు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు వ్యక్తిత్వని కొనియాడారు. ఆయన రాష్ట్రానికి విశాఖకు, క్రీడారంగానికి అందించిన సేవలను ప్రతి క్రీడాకారుడు గుర్తించి రాబోయే ఎన్నికల్లో గంటా శ్రీనివాసరావు విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్రమైన క్రీడా పాలసీ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం ప్రారంభించిందనీ తెలిపారు. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యము, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. వీటితో పాటుగా ఆశావహ దృక్పథం కూడా మనిషికి అలవడుతుందని అన్నారు. క్రీడల్లో సాధన చేస్తున్న విద్యార్థులకు మార్కుల్లో వెయిటేజ్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు ఓటమిని విజయానికి బాటగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 350 కోట్ల రూపాయిని ఖర్చు చేస్తామని తెలిపారు. అనేక క్రీడా పోటీలకు రాష్ట్రం ఆతిథ్య ఇచ్చిందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో , తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం , ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు హర్షవర్ధన్ ప్రసాద్, స్వాతి రెడ్డి, ఆడారి కిశోర్, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాదచారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

## బొగ్గు శ్రీను మిత్రమండలి ఆధ్వర్యంలో మరిన్ని చలివేంద్రాలు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 37, 38 వార్డులలో పాదచారుల అవసరార్థం మరిన్ని చలివేంద్రాలు బొగ్గు శ్రీను మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు, సంఘ సేవకుడు, జనసేన ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ బొగ్గు శ్రీను తెలియజేశారు. బుధవారం స్థానిక వార్డులోని బర్మా క్యాంపు అల్లూరి సీతారామరాజు నగర్‌లో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ యూత్ నిర్వహించు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ బొగ్గు శ్రీను చలి వేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ బొగ్గు శ్రీను మిత్రమండలి ఆధ్వర్యంలో పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలులో భాగంగా వేసవి కాలం వడదెబ్బకు ప్రజలు గురికాకుండా ఉండేందుకు తగు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

తమ సేవా కార్యక్రమాలు మున్ముందు మరింత విస్తృతం చేస్తామని బొగ్గు శ్రీను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్, పసుపులేటి చిన్న, నివాస్, దీనబంధు మరియు క్రైస్తవ సోదరసోదరీమణులు పాల్గొన్నారు.

## నేడు బర్మాక్యాంపు నూకాంబికా అమ్మవారిని దర్శించుకోనున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్



కంచరపాలెం : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవమైన బర్మా క్యాంపు గ్రామ దేవత నూకాంబిక అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వ చనం గైకొనుటకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నేడు అమ్మవారి ఆలయానికి రానున్నట్లు ఉత్తర నియోజకవర్గ జనసేన ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ బొగ్గు శ్రీను ఒక ప్రకటనలో తెలియజేశారు. గత కొన్ని వారాల నుండి ఘనంగా నిర్వహిస్తున్న నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య పండుగ సందర్భంగా ప్రతీ రోజూ అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. చివరి రోజున భక్తుల అగ్నిగుండ ప్రవేశం చేస్తారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న పవన్ కల్యాణ్‌ను అభిమానులు చూసేందుకు భారీ ఎత్తున తరలి రావచ్చని ముందుగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా జరిగిన ఇగ్నో స్నాతకోత్సవం




విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ముప్పైరెండో స్నాతకోత్సవం ఈ రోజు 3.4.19 న స్థానిక బుల్లయ్య కళాశాలలోని సెమినార్ హాలులో ఘనంగా జరిగింది. ప్రధాన కార్యక్రమం న్యూఢిల్లీ లోని ఇగ్నో ప్రధాన కార్యలయ ప్రాంగణం లోను, ప్రాంతీయ కార్యక్రమాలు దేశంలోని అన్ని ప్రాంతీయ కేంద్రాలలోను జరిగాయి. ప్రధాన కార్యక్రమాన్ని వెబ్ కాస్ట్ విధానం ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు, ఉద్యోగులు వీక్షించారు. విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రం పరిధిలో బుల్లయ్య కళాశాలలో జరిగిన ఈ స్నాతకోత్సవానికి సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం కుల సచివులు (రిజిస్ట్రారు) డా. సి.పి. దయానందమూర్తి గౌరవ అతిథిగా విచ్చేసి స్నాతకోపన్యాసం చేసి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. డా. మూర్తి తన ఉపన్యాసంలో దేశంలోని విద్యావ్యవస్థలో ఉన్న అనేక సవాళ్ళను వివరిస్తూ, ముఖ్యంగా ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్న నాణ్యతలేమి, మేధోవలస, నైపుణ్యాల కొరత, విద్యారంగంలో విలువల కొరత, అవినీతి వంటి సవాళ్ళను విశ్లేషించారు. అంతేకాకుండా ఈ సవాళ్ళను ఎదుర్కోవడంలో దూరవిద్యావిధానం ఉపయోగాలు, ఉన్నత విద్యను అంతర్జాతీయీకరణం చేయాల్సిన ఆవశ్యకత వంటి విషయాలను సోదాహరణంగా వివరించారు. పట్టాలద్వారా సంపాదించుకున్న జ్ఞానానికి విలువలు, ధర్మాలు జోడించి, ఆయా విలువల్ని వృత్తిజీవితంతోపాటు వ్యక్తిగత జీవితంలోనూ పాటించాలని విద్యార్థుల్ని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు వార్షిక నివేదికను అందిస్తూ గత సంవత్సరం నాలుగు కొత్త అధ్యయన కేంద్రాల్ని వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించిన బ్రిడ్జి కోర్సు నిమిత్తం ఏర్పాటు చేసామని, ఈ ప్రాంతీయ కేంద్రం పరిధిలోని గ్రామీణ అధ్యయన కేంద్రాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచడానికి, నిరుద్యోగ గ్రామీణయువతకు తోడ్పాటు నందించే ఎన్నో కొత్త నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రారంభించడానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మీపతి రావు, బుల్లయ్య కళాశాల కార్యదర్శి శ్రీ మధు, అధికార్లు, కళాశాల ప్రధానాచార్యులు, స్థానిక అధ్యయన కేంద్ర సమన్వయకర్త డా. శ్రీకాంత్, సహ సమన్వయకర్తలు, ఇగ్నో ఉద్యోగులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలోగా పూడికతీత పనులు పూర్తి

విజయనగరం : వర్షాకాలం వచ్చేలోపు పట్టణంలోని అన్ని కాలువల్లో పూడికతీత పనులను పూర్తిచేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. పూడికతీత పనులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం కలెక్టర్‌రేట్, బుర్లిపేట ప్రాంతాల్లోని కాలువల్లో పూడికతీత పనులను పారిశుధ్య కార్మికులు చేపట్టారు. పనులను కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని కాలువల్లో పూడికతీత పనులను చేపడుతున్నామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాంతాలను గుర్తించి పనులు చేస్తున్నామన్నారు. రెండు నెలలు పాటు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. పారిశుధ్య మెరుగుదలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాలువల్లో చెత్తా చెదారాలు వేయకుండా పురపాలక వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఇంటింటికి చెత్తసేకరణ కార్యక్రమంతో మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయన్నారు.

అలాగే పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకుని వస్తే, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.దీపక్, పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల పనిభారం మేరకు టి.ఎ.డి.ఎ కోసం డిమాండ్

విజయనగరం : ఈ ఎన్నికలు గతం కంటె భిన్నంగా కత్తిసాములాంటివని సాధారణ ఎన్నికల విధులకు చెల్లించిన పారితోషకం కంటే టిఎ, డిఎ రేట్ల ప్రకారం కాకుండా అధికారుల సిబ్బంది వెళ్ళే దూరం, పనిభారం, బాధ్యతల మేరకు చెల్లించాలని ఏపిటిఎఫ్ డిమాండ్ చేసింది. ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేశామని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బంకురు జోగినాయుడు తెలిపారు.

తగిన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

# గెలుపే లక్ష్యంగా పీలా పర్యటన



అనకాపల్లి ....గెలుపే లక్ష్యంగా పీలా వార్డులో పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తెదేపా అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పీలా గోవిందసత్యనారాయణ గవరపాలెంలో 23, 24 వార్డు పరిధిలో చినరామస్వామి కోవెల, దేమునిగుమ్మం, ఎన్టీఆర్ నగర్, కర్రివారి వీధి, అంబేద్కర్ కోలనీ, విల్లూరి జోగినాయుడు వీధి, ముత్రాసుకోలనీ, పల్లపు వీధి, ప్రాంతాలలో పర్యటించారు. పీలా ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈసందర్భంగా పీలా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన ఐదేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసారు. అనకాపల్లి అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు తెలుగుదేశంగుర్తు సైకిల్ పై వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీ అభ్యర్థిగా ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వరరావు, తదిరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో జవాన్లు కవాతు



నాతవరం : మండలంలో అత్యంత సమస్యాత్మకంగా గుర్తింపు పొందిన చమ్మచింత, జిల్లేడుపూడి, డి.ఎర్రవరం, సరుగుడు గ్రామాల్లో బుధవారం బిఎస్ఎఫ్ సిబ్బంది నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించే ఎన్నికల్లో ఓటరు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందరూ సహకరించాలన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ముందస్తుగా కొంతమందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# వామపక్షాలు బలపరిచిన జనసేన అభ్యర్థులను గెలిపించాలి : సుబ్బారావు



గాజువాక : కార్మికులకు రాజకీయంగా చట్టసభల్లో శాసనాలు చేసే నాయకులు ఉన్నప్పుడే కార్మిక చట్టాలకు బలం ఉంటుంది అని సిఐటియు నాయకులు గొల్లపల్లి సుబ్బారావు అన్నారు.బుధవారం గాజువాక జోన్ పరిధిలోని పలుజట్ల ముఠాకార్మికులు,పారిశుధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ముఠాకార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని అలాగే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 18000/- రూపాయలు ఉండాలని సహా తదితర అంశాలపై చేస్తున్న పోరాటాలకు సత్ఫలితాలు రావాలంటే కార్మికవర్గానికి మద్దతుగా నిలిచే ప్రభుత్వాలు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్మిక సంక్షేమమే లక్ష్యంగా అనేక పోరాటాలు జరిపి విజయం సాధించిన సిఐటియు,సిపిఎం,సిపిఐ,బిఎస్ పి,జనసేన పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కళ్యాణ్,విశాఖ ఎంపీ అభ్యర్థి వి.వి లక్ష్మీనారాయణ లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈనెల 11వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి వామపక్షాలు బలపర్చిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపిస్తే కార్మికులకు న్యాయం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.ఆయా కార్యక్రమాలలో నాయకులు కె.కిరీటం,కె.వి రమణ,లోకేష్, దాసరి.అప్పారావు,గొలగాని అప్పారావు,పంతులుగారి మేడ ముఠా కార్మికులు,పాత గాజువాక గొలగాని.పిరినాయుడు జట్టు ముఠా కార్మికులు గాజువాక జోన్ 5 పరిధి 59,65 వార్డుల పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లోకి చేరిన వైయస్ఆర్ సీపీ నాయకులు

ములగాడ: వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మూడు సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ గూటికి చేరడంతో ఆయన అనుచరులు అందరూ తెలుగుదేశం పార్టీలోకి మక్కువ చూపడం తో జివిఎంసి 48 వ వార్డు పరిధిలో గల తెలుగుదేశంకొనలి జనతా కొనలి సుమారు 100 మంది వైఎస్సార్ సీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి సూర్య నారాయణ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు స్వగృహమునందు వైఎస్ఆర్ సీపీ నాయకులను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం గణబాబు మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా స్థానిక ప్రజలే నా కుటుంబ సభ్యులుగా పని చేశానని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు



నాతవరం : పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నామని అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సత్పాల్ శర్మ తెలిపారు. బుధవారం నాతవరం మండలం సరుగుడు తదితర గ్రామాల్లో ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ర్యాంపులు, మంచినీటి సౌకర్యం వంటివి ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలలో కొత్తగా వివి పాట్‌లను వాడుతున్నామన్నారు.

ఆయన వెంట నాతవరం ఎస్సై సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి దూసుకుపోతున్న సీతారాం



అనకాపల్లి ... అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్యాస్ సిలిండర్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాం ప్రచార పరంగా అమిత వేగంతో జనం మధ్యకు దూసుకుపోతున్నారు. అలాగే ఓటర్ల నుంచి కూడా ఆయనకు విశేష స్పందన లభిస్తోంది. బుధవారం వేల్పులవీధి, బెల్లంమార్కెట్, ప్రాంతంలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి రాజకీయాల్లో మంచి మార్పు కోసం ఈ సారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. తనను గెలిపిస్తే అన్ని సంక్షేమ పథకాలు ప్రజల పాదాల వద్దకు తీసుకెళ్లి అందజేస్తామన్నారు. స్థానికుడే నాయకుడు.నాయకుడే స్థానికుడు అనే నినాదంతో పోటీ చేసే జై అనకాపల్లి సేనను ప్రజలు ఆశీర్వదించి స్థానికతకు పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్ రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , శ్యామ్ లాల్, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# 50వ వార్డులో జోరుగా జనసేన ప్రచారం



గాజువాక:జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల.పవన్ కల్యాణ్ గెలుపే లక్ష్యంగా జనసైన్యం కదం తొక్కింది. ఉత్సాహంతో ఉరకలేస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది.సార్వత్రిక సమరానికి సమయం సమీపిస్తున్న వేళ ఎన్నికల ప్రచార ఘట్టంలో జనసైనికులు, వీరమహిళలు పదం కలిపి నినాదాలతో హోరెత్తించారు. 50వ వార్డు జనసేన నాయకుడు నాగిశెట్టి.శ్రీను ఆధ్వర్యంలో బుధవారం పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు.స్థానిక వార్డు కార్యాలయం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, జనసైనికులు, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బతికిద్దాం.. జేడీకి ఓటేద్దాం..

అవినీతి నాయకుల భరతం పడదాం అంటూ నినాదాలతో హోరెత్తించారు.భానోజీతోట, కాకతీయలోవ, కాకతీయగేటు, బాపూజీకాలనీ, డిఫెన్స్‌కాలనీ రోడ్డు,వాంబే కాలనీ ప్రాంతాలలో పాదయాత్ర చేసి ఇంటింటికీ వెళ్లి జనసేన మ్యానిఫెస్టోను వివరిస్తూ. గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి పవన్ కల్యాణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తిప్పల.రమణారెడ్డి, కసిరెడ్డి. రమణ, కె.సతీష్‌కుమార్, యాదగిరి. ప్రసాద్,జాగారపు. అర్జున్, జగదీష్,సన్యాసిరావు, ధనలక్ష్మి, సంధ్య,కల్యాణి, సీపీఎం నాయకులు నగేష్, శ్రీను,అధిక సంఖ్యలో మహిళలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన పరుచూరి

అనకాపల్లి ... జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి పరుచూరి భాస్కర్ రావు పేర్కొన్నారు . ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో 1 2 33 34 వార్డుల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. గాజు గ్లాసు కే ఓటేసి గెలిపించ్చిలని కోరారు. అవినీతి లేని పాలన పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమన్నారు. పవన్ ముఖ్యమంత్రయితే రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. రాము, గణేష్, మహేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# పశ్చిమలో గణబాబు విస్తృతంగా ప్రచారం



మూలగాడ: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం లోకి వస్తుందంటూ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు ఇందులో భాగంగా జీవీఎంసీ 49 వార్డు పరిధిలోగల క్రాంతి నగర్ ర్ అల్లూరి సీతారామరాజు కాలనీ త్రినాధ పురం ఆ ప్రాంతాలలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని బుధవారం వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ ప్రచారంలో దారి పొడుగునా గణబాబుకు మహిళలు పూలమాలలు వేసి హారతులు పట్టారు అనంతరం గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామని విద్య వైద్య విషయంలో పూర్తి అభివృద్ధికి చేశామని రాష్ట్రం ఒకపక్క లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా శాసనసభ సభ్యులుగా మీ కుటుంబంలో ఒక సభ్యునిగా నన్ను కూడా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు 49 వార్డు ఉపాధ్యక్షులు మజ్జి మాలి నాయుడు దొప్ప సన్యాసిరావు కాకి పాలిరెడ్డి శ్రీలక్ష్మి నిలాపు జోగిబాబు గళ్ళ చిన్న కాకర్ల రమణ కోరుబిల్లి రాము ఉరుకుటి మురళి ఎస్. శ్రీనువాసురావు కోటా కృష్ణ ఉరుకుటి పైడిరాజు బర్ల కనకరాజు శ్యామ్ సుందర్ అధికశాతం మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎంపాలెంలో టీడీపీ గడప గడపకి ప్రచారం



మధురవాడ: మహా విశాఖ 4 వార్డ్ లో బుధవారం పీఎంపాలెం దరి రత్నగిరి హౌసింగ్ బోర్డు కాలనీ క్రికెట్ స్టేడియం సమీపంలో టీడీపీ వార్డ్ నాయకులూ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం భీమిలి శాసనసభ అభ్యర్థి సబ్బంహరికి అలాగే పార్లమెంటు సభ్యుడు శ్రీ భరత్ కు సైకిలు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు, కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు,అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను,పాతిన ప్రసాద్, గిరి, బలరాం, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ రోడ్డులో బిటి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఈవో



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి గిరి ప్రదక్షిణ రోడ్డులో బి.టీ రోడ్డు నిర్మాణం పనులు సరవేగముగా జరుగుచున్నవి.అయితే బుధవారం నిర్మాణ పనులను కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాధ రావు,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తులా.రాముడు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణ చేసారు.

## అన్నవరం దేవస్థానం నూతన ఈఓగా ఎం.వి.సురేష్ బాబు నియామకం

అన్నవరం: తూ.గో.జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా దేవాదాయశాఖ డిప్యూటీ కమీషనర్ ఎం.వి.సురేష్ బాబు నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. . ప్రస్తుతం సంయుక్త ప్రాంతీయ కమీషనర్ గా ఉన్న ఆర్.జే.సి.త్రినాథరావు దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పూర్తి అదనపు భాద్యతలు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు వేంద్ర. త్రినాథరావు స్థానంలో పోస్టింగ్ కోసం దేవదాయ శాఖ లో ప్రధాన కార్యాలయంలో వెయిటింగ్ లో ఉన్న డిప్యూటీ కమిషనర్ ఎం.వి.సురేషబాబు ను దేవస్థానం ఈఓగా నియమించడం జరిగినది.

## స్కాలర్ షిప్ కు 8వ తరగతి విద్యార్థి ఎంపిక

కాట్రేనికోన : నవంబర్ నెలలో జరిగిన ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్ష నందు కాట్రేనికోన మండలం పి. లక్ష్మివాడ గ్రామానికి చెందిన ఎనిమిదొవ తరగతి చదువుతున్న కొళ్ళు చేతన్ భార్గవ్ ఎంపిక అయ్యాడు. అనంతరం భారత ప్రభుత్వం ఈ విద్యార్థి కి సంవత్సరానికి 12000 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల వరకూ ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకూ స్కాలర్ షిప్ ఇస్తుంది. ఈ సందర్భంగా ఈ విద్యార్థిని ఎస్ ఎమ్ సి చైర్మన్, ఎంపిటిసి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.



**గ్రేటర్ విశాఖ 28వవార్డు, బంగారమ్మ మెట్ట, వెంకటేశ్వరమెట్ట వద్ద అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ దంపతులు తెలుగుదేశం అభ్యర్థిగా వాసుపల్లి గణేష్‌కుమార్ మరలా ఎమ్మెల్యే కావాలని ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

# వైకాపా ప్రచారంలో సినీనటుడు అలీ సందడి



మధురవాడ: మహా విశాఖ మధురవాడ 4 , 5 వార్డులలో సినీ నటుడు అలీ సందడి చేసారు వైకాపా తరుపున ఎన్నికల ప్రచారానికి హాజరైన అలీ ముందుగా పీఎంపాలెం ముస్లిం కాలనీ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం మధురవాడ కార్పెంటర్స్ కాలనీలో తాటితూరి సంతోష్, బగాది లక్ష్మణ్ రావు సారథ్యంలో ఆత్మీయ సమావేశాన్ని ముఖ్య అతిధిగా వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి) కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను బల పరిచి ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన వోట్ ను వేసి గెలిపించాలని అభ్యర్థించారు, తండ్రి ఆశయాలతో ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి వస్తున్నా వైసీపీ ని గెలిపించాలని కోరారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రైతులకు, మహిళలకు, యువతకు భరోసా కల్పిస్తారని తెలిపారు అనంతరం అవంతి మాట్లాడుతూ గతంలో ఇదే ప్రాంతంలో ఎమ్మెల్యేగ పనిచేసిన అనుభవం ఈ ప్రాంత ప్రజలతో తనకు విడదీయరాని అనుభందం ఉందని అనేక అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు.

నాకు రాజకీయ ఓనమాలు నేర్పిన భీమిలిని మరింత అభివృద్ధి చేసి ప్రజల మన్నలను పొందుతానని అన్నారు ఈ కాలనిలో ఉన్న సమస్యలను కమ్యూనిటీ హాల్, కల్యాణ మండపాలు, అంగన్వాడీ కేంద్రాలు, కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం అవంతి శ్రీనివాసుని, అలీని తాటితూరి సంతోష్ బగాది లక్ష్మణ రావు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రంలో స్థానిక 4 , 5 , వార్డుల అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, పాతిన శ్రీనివాస రావు, మాజీ కార్పొరేటర్ పాతిన హనుమంతరావు, పిళ్ళా సూరిబాబు,పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు,అల్లాడి లింగేశ్వర్ రావు, వంద్రసి రవి కుమార్, పాతిన ఎల్లాజీ, గుంటబోయిన సంజీవ్ యాదవ్, కుడితి రామారావు, గాదె రోసి రెడ్డి, పిళ్ళా సత్యనారాయణ, పీవీజీ అప్పారావు, వంకాయల మారుతీ ప్రసాద్, పిళ్ళా సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

భీమునిపట్నం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారి తొలేళ్ల ఉత్సవం ఈ రోజు అనగా బుధవారం ప్రారంభం అయి 6వ తారీఖు శనివారం ముగుస్తుంది , బుధవారం బల్లవేషాలు, తప్పడుగుళ్లు , పులివేషాలతో అమ్మవారిని ఊరేగిస్తారని, అదేరోజు రాత్రి 9 గంటలకు బాణాసంచా పేలుస్తారని, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కదిరి జగన్నాదం తెలిపారు. ఈసారి భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి భీమిలీ సెంటాన్స్ స్కూల్ లో ద్విచక్ర వాహనాలు నిలుపుకొనుటకు సౌకర్యం కల్పించారని అన్నారు. అలాగే విశాఖపట్నం బీచ్ రోడ్ వైపు వచ్చే వాహనదారులకు నెరేళ్ళవలస కాలనీ ముందు గల ఖాళీస్థలంలో పార్కింగ్ సౌకర్యం కల్పించామని తెలియజేసారు. ఉగాది రోజున శనివారం నాడు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ లో పార్కింగ్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమమునకు ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు,చౌదరి నాగ వెంకటేష్, ఉత్సవ కమిటీ అద్యక్షులు కదిరి జగన్నాధం,కార్యదర్శి పి.యోగి, కోశాధికారి పి.ఎర్రయ్య రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరి రాకోతు నరసింగరావు,కో ఆర్డినేటర్ పాశి మధు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో 3న

తారీఖు న తొ లేళ్ల ఉత్సవం, 4న తారీఖు న అనుపు ఉత్సవం , 5న తారీఖున పాపమ్మ పండగ, 6న తారీఖున ఉగాది ఉత్సవాలు జరుగుతాయని, ఉత్సవానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఈ నాలుగు రోజులు మూడు స్టేజి ల వద్ద , భీమిలీ గంటస్తంభం, చిన్నబజారు పోలీస్ స్టేషన్ , మరియు బీచ్ స్టేజి వద్ద జరుగుతాయని, ఈ ఉత్సవానికి భక్తులందరూ విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందగలరని ఉత్సవ కమిటీ అధ్యక్షులు తెలియజేసారు.

# ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేదల పక్షపాతి

## వాసుపల్లి గోవింద్ సాకేత్



విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే తనయుడు వాసుపల్లి గోవింద్ సాకేత్ కొనియాడారు. విశాఖ దక్షిణం, 44 వ వార్డు అధ్యక్షుడు ఈరోతి చిన కుమార్, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జ్ఞానాపురం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి దక్షిణ నియోజకవర్గాన్ని .. ఎమ్మెల్యే ఎంతగా అభివృద్ధి చేశారో..వివరించారు. ప్రజాసమస్యలు పరిష్క రించడం కోసం ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని అన్నారు. దక్షిణం లోని నిరుపేదలకు సొంత గూడు కల్పించడం కోసం ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఎక్కువమంది పేదలు ఉండే ప్రాంతమని, ఇక్కడ ప్రజల దయనీయ పరిస్థితులను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి 15 వేల ఇళ్లను మంజూరు చేయించారని కొనియాడారు. టిడిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని కొనియాడారు. మరోమారు టిడిపి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్ల్యూ భాస్కర్, నర్గీస్, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మతి భ్రమించింది




విశాఖపట్నం : వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్నా జనాదరణ చూసి రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఏమి మాట్లాడు తున్నారో తెలియడం లేదని దాడి వీరభద్ర రావు అన్నారు. బుధవారం వైస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అధోగతి పట్టించారని ఆయన ఎద్దేవా చేశారు. 2014 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 600 సంక్షేమ పథకాలు హామీలు ఇచ్చి అందులో ఒక్కటి కూడా అమలుచేయాలేదు అని చెప్పారు. ఈ రాష్ట్రానికి బాబు లోకేష్ ఘోరీ గజినీలు అని ఇద్దరు రాష్ట్ర సంపదను దోసుకుంటున్నారని అన్నారు. బాబు కోటరీలో ఎంపీ ఎమ్మెల్యేలు అందరూ దొంగలు దోపిడీదారులు రౌడీషీటర్లు వున్నారు అన్నారు. భారత దేశంలో అత్యధిక సంపద కలిగివున్న నాయకుడు చంద్రబాబే అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. నీవు కాంగ్రెస్ పార్టీ లో వుంటూ మీ మామ ఎన్టీ రామారావు కు వెన్నుపోటు పొడిచావు అని మీ మామ ఫొటో లేకుండా నీవు ప్రజలు ముందుకు వెళ్ళలేవని ఆయన అన్నారు. నీవు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రజలకు విలువైన పాలన అందించ లేదన్నారు. అంతే కాకుండా 4 న్నర సవత్స రాలుగా రాష్ట్రానికి మేలు చేయక పొగ ప్రజలను అప్పులుపాలు చేసావు అని చెప్పారు.. 2 లక్షలు కోట్లు అప్పు చేసావని ఆ అప్పు ప్రజలపై వుందని ఒక్కక్కరి పై 83 వేల రూపాయాలు అప్పు ఉందన్నారు... పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణము పేరుతొ వేలకోట్లు విలువు చేసే భూములను ప్రజాలవద్ద నుంచి లాగేసుకున్నావని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణము నీ వల్ల కాదని అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే సాధించగలరని జలయజ్ఞం నీటిపారుదల ప్రాజెక్ట్ అన్ని ఆయనే చెయగలరని ఈ సందర్భంగా చెప్పారు.

# పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## వైసిపి అభ్యర్థి కె కె రాజు



అక్కయ్య పాలెం : సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేవుట్ లో గల శెట్టి బలిజ భవనంలో 36,37, వార్డు ల బూత్ కన్వీనర్లు,వార్డు అధ్యక్షుడు, సీనియర్ నాయకుల తో ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె కె రాజు వార్డులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, సభ్యులు సీనియర్ నాయకులు మరియు 36, 37, వార్డు అధ్యక్షులు పైడి రత్నాకర్ ,బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు), బూత్ అధ్యక్షులు, సభ్యులు సీనియర్ నాయకులు హాజరయ్యారు.

## టీడీపీకి మద్దతుగా
## ఛైర్‌పర్సన్ రమాకుమారి, ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి ప్రచారం



యలమంచిలి : యలమంచిలి మున్సిపాల్టి పరిదిలో బుధవారం నాడు కొక్కిరాపల్లి, అగ్రహరం, గ్రామంలో టీడీపీ ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబులు గెలుపు కోసం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మిలు ఇంటింటి ప్రచారం నిర్వహంచారు. ప్రతి ఇంటికి వెల్లి తమ ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థిలను అత్యదిక మెజరిటితో గెలిపించాలని అభ్యర్థిస్తు ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి తన తండ్రి విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తూలసీ రావు యలమంచిలి పరిశరప్రాంత గ్రామలను ధ్తతతీసుకొని ఎన్నో అభివృది కార్యక్రమాలు చేశారని అన్నారు. ఇప్పటి వరకు స్థానిక ఎన్నికలకే పరిమితమైన మేము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొరిక మేరకు నా సోదరుడు ఆనంద్‌కుమార్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారని అలాగే 5 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా సేవలు అందించిన పంచకర్ల రమేష్‌బాబు కూడా ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు తొపాటు కొత్త పధకాలు ఇస్తు అభివృదిలో ముందుకు సాగవచని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్‌లు పెయ్యల పద్మ, మజ్జి మీన, టీడీపీ నాయకులు గొర్లె నానాజీ, మజ్జి వీరుబాబు, పెయ్యల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జేడీ దళిత వ్యతిరేకి..

- ఎంవీవీ దళిత పక్షపాతి
- రాజ్యాంగ నిర్మాణ కర్త అంబేద్కర్‌ను ఒక్క సారైనా స్మరించాడా..?
- దళిత సంఘాల నాయకుల వ్యాఖ్యలు

విశాఖపట్నం: విశాఖ లోక్సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ దళిత పక్షపాతి అని ఎస్.సి సెల్ నగర అధ్యక్షుడు బోని శివకుమార్ కృష్ణ అన్నారు. విశాఖ ఎంవీపీ డబుల్ రోడ్ లో ఎస్.సి,ఎస్.టి సంఘాల తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ లోక్సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, అమలాపురం ఎంపీ పందుల రవీంద్రబాబు లు పలువురు ముఖ్య అతిథులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన రవీంద్రబాబు జన సేన పార్టీ విశాఖ లోక్ సభ అభ్యర్థి వి.వి.లక్ష్మీ నారాయణ పై పూర్తి స్థాయిలో మండిపడ్డారు. ఏ కార్యక్రమానికి వెళ్లినా అక్కడ వివేకానంద భోదనలతో కనికట్టు చేసే లక్ష్మీనారాయణ , ఎన్నడైనా అంబేద్కర్ పేరు తలిచాడా అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు పలుమార్లు దళితుడిగా ఎవరు పుట్టాలని కోరుకుంటారన్న వ్యాఖ్యలపై ఓదళితుడిగా తాము బాధపడుతున్నామన్నారు. అటువంటి వ్యక్తి నేడు దళితులకు తాము అనుకూలమని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎంవీవీ సత్యన్నారాయణ మాట్లాడుతూ దళిత పక్ష పాతి వై.ఎస్.జగన్ అని, ఇదే నేపథ్యంలో తానుకూడా దళిత జనోద్ధరణకు కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాడి వీరభద్రరావు రాష్ట్ర ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి మాటూరి చిన్నారావు, అల్లంపల్లి రాజుబాబు, రాష్ట్ర ఎస్.సి సెల్ కార్యదర్శి గుంట సుందరరావు, బోని దేవా, రాష్ట్ర అదనపు కార్యదర్శి సీరా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం

అమలాపురం: అమలాపురం ఏరియా ఆసుపత్రి వద్ద గత 23 సంత్సరాలుగా "వలవల తాతరావు, శ్రీమతి సత్యవతి" జ్ఞాపకార్థం వారి కుమారుడు వలవల శిరావు క్రమం తప్పకుండా ప్రతిఏటా చలివేంద్రం ఏర్పాటు చేసి అనేక మంది బాటసారుల దప్పిక తీరుస్తున్నారు.ఆదేవిదంగా మంగళవారం ఏరియా ఆసుపత్రి,కోర్టుల సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేసారు.

# గంటా, భరత్‌లను గెలిపించాలి : సైకిల్ గుర్తుకి ఓటు వేయాలి



మాధవధార : 39వవార్డు, మాధవధార ఎమ్మెల్యే, ఎంపీ క్యాంప్ కార్యాలయం నుండి విశాఖ టీడీపీ నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు ఆధ్వర్యంలో వార్డు తెలుగుదేశం కార్యకర్తలు, మహిళలతో కలిసి ర్యాలీతో ఇంటింటికి వెళ్లి విశాఖ తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి, ఎం.శ్రీభరత్, ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఇద్దరు అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించి, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రన్న ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను, కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి అందజేశారు. మాధవధార కార్యాలయం నుండి మెయిన్‌రోడ్డు ద్వారా అశోక్‌నగర్, మాన్యం, మాధవధార పురవీధులు తదితర ప్రాంతాలలో, కార్యకర్తలతో జై గంటా, జైజై భరత్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతులను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, పూర్వవిద్యార్థుల ఛైర్మన్ తెలుగుదేశం అభిమాని సనపల బంగారురాజు, తెలుగుదేశం కార్యదర్శి మూల రాము, పి.కృష్ణ, ఎస్.అప్పారావు, తెలుగు మహిళలు పైడి పుణ్యవతి, జి.వెంకటమ్మ, ఎస్.రామలక్ష్మి, కె.పార్వతి, ఎస్.విజయలక్ష్మి, కె.అంజలి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ర్యాలీ విజ యవంతం చేశారు.

# మౌలికవసతుల కల్పనే ధ్యేయం

## కార్లు తిరిగే రోడ్లపైనే గంటా ప్రచారం

## ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి కె.కె.రాజు

విశాఖపట్నంః వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేయనున్నట్టు ఆ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. బుధవారం నగరంలోని 34వ వార్డు వాసుదేవనగర్‌లో ఉన్న చర్చి వద్ద స్థానికులతో సమావేశమయ్యారు. స్మార్ట్ సిటీ అంటే ఎయిర్‌పోర్టు నుంచి బీచ్‌రోడ్డు, బీచ్‌రోడ్డు నుంచి ఎయిర్‌పోర్టు, రోడ్లకు ఇరువైపులా రంగులేయడం, మొక్కలు నాటడం కాదన్నారు. పేదలకు అవసరమైన మెరుగైన విద్య, వైద్యం, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యల్లేకుండా చూడాలన్నారు. ఉత్తర నియోజకవర్గ ప్రజలు గతంలో చూడని విధంగా మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు కార్లు తిరిగే రోడ్లపై మాత్రమే తిరుగుతారని ఎద్దేవా చేశారు. పేదల బతుకుల్ని పట్టించుకోని ఇలాంటి నేతలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, చర్చి ప్రతినిధులు, స్థానిక పార్టీ నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### వైసీపీ ఉత్తర నియోజకవర్గంలో భారీ చేరికలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నేతలు, వార్డు స్థాయి నాయకులు పార్టీలో చేరిన విషయం తెలిసిందే. బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 31వ వార్డులోని వివిధ పార్టీలకు చెందిన యువకులు సుమారు 50 మంది పార్టీలోకి చేరారు. పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో వీరు పార్టీ కండువాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారితో కె.కె.రాజు మాట్లాడుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ గుర్తు సీలింగ్ ఫ్యాన్‌ను ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరిలో నాటుకుపోయేలా ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటరూ పాల్గొనేలా చూడాలన్నారు.



చోడవరం నియోజకవర్గంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ సతీమణి విజయ లక్ష్మీ మరియు పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు సతీమణి చొక్కాకుల లక్ష్మీ, అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద్ సతీమణి జ్యోతి కలిపి చోడవరంలో ఇంటింటికి తిరిగి జగనన్న నవరత్నాలపై పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ధర్మశ్రీకి ఒక్క అవకాశం కల్పించాలని పేరుపేరునా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం చేశారు



నా బిడ్డ.. మీ అందరి బంధువు అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని, అనకాపల్లి ఏం పీ అభ్యర్థి పెంటకోట సత్యవతిని, మాడుగుల నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి ఆయన బుడి ముత్యాల నాయుడును మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని మాడుగుల నియోజకవర్గంలో చీడికాడ బహిరంగ సభలో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న వైయస్ విజయమ్మ.

# ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

- విశాఖ అభివృద్ధి నాటి కాంగ్రెస్ హయాంలోనే జరిగింది
- టీడీపీ, బిజెపీలు నమ్మించి మోసం చేశాయి
- కాంగ్రెస్ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి పేడాడ రమణి కుమారి



విశాఖ సిటీః ఏళ్ల చరిత్ర కలిగిన జాతీయ పార్టీ కాంగ్రెస్‌తోనే ఈ నగర, దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని, ముఖ్యంగా బెస్తవారి గ్రామంగా ఉన్న విశాఖపట్నం నేడు మహా నగరంగా రూపాంతరం చెందిందంటే నాటి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే కారణమని కాంగ్రెస్ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి పేడాడ రమణి కుమారి పేర్కొన్నారు. బుధవారం విశాఖ మహానగరంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డితో కలిసి ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్యాయంగా విభజించిన తర్వాత ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రధాని మోదీ నమ్మించి మోసం చేశారని, అందుకు చంద్రబాబు ఒప్పుకుని బిజెపితో అంటకాగి ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకుని ఆంధ్ర రాష్ట్రాన్ని ఇరు పార్టీలు నట్టేట ముంచిన విషయం ప్రజలందరికీ తెలిసింది. ఏపీకి ప్రత్యేక హెూదా రావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఏపీకి రావాల్సిన ప్రత్యేక హెూదా సాధనకై కృషి చేయగలమని ఆమె హామీ ఇచ్చారు. విశాఖను ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్ర కలిగినదని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మేనిఫెస్టోను విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభ్యర్థులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంకు వెంకటేశ్వర రావు మరియు పార్టీ ముఖ్య నాయకులు, దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి హైదర్ ఆలీ సింకా, ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గుంప గోవిందరాజు, యర్రంశెట్టి శ్రీనివాసు, చిన్నారావు, అభిమానులు, కార్యకర్తలు, పలు అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చదవండి.. చదివించండి
విజయభాను

# తిప్పల నాగిరెడ్డిని గెలిపించాలి

## ప్రముఖ హాస్య నటుడు, వైసిపి నాయకుడు ఆలీ

గాజువాక: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాజువాక నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన తిప్పల నాగిరెడ్డిని అలాగే విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణను గెలిపించాలని ప్రముఖ హాస్య నటుడు, వైసిపి నాయకుడు ఆలీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గాజువాక నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించి ఒకరిని పార్లమెంటుకు, మరొకరిని అమరావతికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



గాజువాక వైసిపి అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి చౌకీదారే రేపటి దొంగ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ మేనిఫెస్టో ఒక అబద్ధాల పుట్ట అని, నయవంచన అని ప్రధాని మోదీ అభివర్ణించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు.

'అచ్చేదిన్' స్లోగన్‌కు బీజేపీ చాపచుట్టేసిందని, ఇవాళ కాపలాదారే దొంగగా మారారంటూ ఎద్దేవా చేశారు.

తాము అధికారంలోకి వస్తే పేదలకు కనీస ఆదాయ పథకం (న్యాయ్)ను అమలు చేసి తీరుతామని, అందుకు అవసరమైన నిధులు మోదీ కాపుకాస్తున్న 'దొంగల' జేబుల్లోంచే తెస్తామని రాహుల్ అన్నారు.

# 5న సీఎం రాక



విశాఖపట్నంః బుధవారం విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా ఎస్.ఏ. రెహమాన్ ఆధ్యక్షతన జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల శాసన సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో కార్యక్రమం వివరాలను తెలియజేస్తూ విజయవంతం చేయాలని నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు, అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ అధికార ప్రతినిధి బి. కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో వివరాలు

1. సా 5.00 గంలకు గాజువాక నుండి ఎన్.ఏ.డి. వరకు రోడ్ షో ప్రారంభం.
2. ఎన్.ఏ.డి. నుండి కంచరపాలెం మెట్టు వరకు రోడ్ షో.
3. కంచరపాలె మెట్టు నుండి వయా జ్ఞానాపురం, కాన్వెంట్ జంక్షన్ మీదుగా రోడ్ షోగా బయలుదేరి పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడివద్ద సభ.
4. దుర్గాలమ్మ గుడి వద్ద నుండి రోడ్ షోగా బయలుదేరి పోలీస్ బేరెక్స్, సరస్వతి పార్కు, డాబాగార్డెన్స్, అంబేద్కర్ విగ్రహం, ఆర్.టి.సి. కాంప్లెక్స్, మద్దిలపాలెం మీదుగా మధురవాడలో బహిరంగ సభ జరుపుతున్నట్లు విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డా ఎస్.ఏ. రెహమాన్ తెలిపారు.

# అన్నివర్గాల వారికి అండగా ఉంటాం

- అవకాశం ఇవ్వండి అబివృద్ధి చేసి చూపిస్తాం
- వైకాపా ఎంపీ అభ్యర్థి ఎంవీవీ, ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు



కంచరపాలెంః రాష్ట్రంలో వైసీపీ అదికారంలోకి వస్తే అన్నివర్గాల వారికి అండగా ఉంటామని వైసీపీ ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కే రాజు పెర్కొన్నారు . ఈమేరకు వైసీపీ 41వ వార్డు అద్యక్షుడు చల్లా ఈశ్వరావు అధ్వర్యంలో జీవీఎంసీ 41వ వార్డు పరిది జ్యోతినగర్ , 104 ఏరియా, ఐ .టి.ఐ కూడలి తదితర ప్రాంతల్లో బుదవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైసీపీ విశాఖ ఎంపి అభ్యర్థి వి.వి.సత్యనారయణ , ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కే రాజు పాల్గొన్నారు . ఈ సందర్బంగా ఎంపీ అభ్యర్థి వి.వి.సత్యనారాయణ మాట్లడుతూ వైసీపీ అదికారంలోకి వస్తే పారిశ్రామికంగా విశాఖను అబివృద్ధి చేస్తామని తద్వారా నిరుద్యోగులకు ఉపాథి అవకాశాలు మెరుగు పడతాయన్నారు . ప్రస్తుత ముఖ్యమంత్రి వలన రాష్టం వెనుకబడిపోయిందని రాష్ట్ర అబివృద్దికి కేంద్రం నుండి నిదులు రాబట్ట లేకపోయారని విమర్శించారు . వైసీపీ ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కే రాజు మాట్లడుతూ ఒక్క అవకాశం ఇస్తే ఉత్తర నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతామన్నారు . రాష్ట్రంలో బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైన ఉందని రానున్న కాలంలో జగనన్న ప్రకటించిన నవరత్నాలు ప్రతి ఇంటికి పురోభివృద్ధి కోసమేనని అన్నారు. కులాలకు మతాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాల బీసీలకు న్యాయం చేయడం అనే ఉద్దేశంతోటే అత్యధిక శాతం సీట్లు కేటాయించారని అన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉన్నాయని అన్నారు. రాజన్న రాజ్యం కావాలంటే జగన్ తప్పకుండా ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ సహకరించి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఈసందర్బంగా కోరారు. ప్రస్తుతం రాష్టంలో జరగనున్న ఎన్నికల్లో అవినీతి పరులకు అవకాశం ఇవ్వదని విజ్ఞప్తి చేశారు . కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com